


## వాక్శుద్ధి, వాక్సిద్ధి పొందాలనుకునే వారు చేయవలసిన దత్తాత్రేయ ఉపాసన

శ్రీ దత్తాత్రేయ స్వామి వారు త్రిమూర్తి స్వరూపము. దిక్కులే అంబరముగా కలిగిన వారు. గురు రూపంలో మనకు దొరికిన అపార జ్ఞాన నిధి. వారి మంత్రం లో ద్రాం బీజాక్షరం ముఖ్యంగా ఉంటుంది. ఇందులో దకారము ఇవ్వడాన్ని సూచిస్తే, రకారము చైతన్యవంతమైనటువంటి జ్ఞానాన్ని సూచిస్తుంది. స్థూలంగా చెప్పాలంటే, చైతన్యవంతమైన, స్థిరమైన జ్ఞానాన్ని ఇచ్చేవారు దత్తాత్రేయ స్వామి వారు.

దత్తాత్రేయ మంత్రం ఈ దిగువ ఇవ్వబడినది. దీనిని సద్గురువుల దగ్గర నుండి దీక్ష పొందిన తరువాతనే ఉపాసన చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

**మంత్రము**

**"ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం"**

ఈ మంత్రాన్ని జపము, అర్చనము, తర్పణము, హోమము, పారాయణము మొదలగు పద్ధతులలో ఉపాసన చేస్తే, అపరిమిత మైనటువంటి ఆనందము అంతర్ముఖంగా కలుగుతుంది.

ఈ మంత్రాన్ని లఘువుగా **"ఓం ద్రాం దత్తాత్రేయాయ నమః"** అని కూడా చెప్పుకోవచ్చును. ఏది ఏమైనా, గురువు యొక్క సూచనలనే పాటించ వలెను. మంత్రము విశుద్ధి చక్రములో జపము చేస్తూ ఉన్నప్పుడు వాక్శుద్ధి, వాక్సిద్ధి ఉపాసకులకు కలుగుతాయి.

**శ్రీ దత్త క్షేత్రములు**

1. మహారాష్ట్ర, నాంథేడ్ జిల్లా కిన్వట్ తాలూకాలో గల మాహూర్.
2. సౌరాష్ట్ర, జునగాడ్ లో గల గిరినార్. ఇక్కడ 10,000 మెట్లు గలవు.
3. కరంజా. ఇక్కడే నృసింహ సరస్వతి స్వామి వారి జన్మ స్థలం. కాశీకి చెందిన శ్రీ బ్రహ్మానంద సరస్వతి వారు ఇక్కడ దత్త స్వామికి మందిరం కట్టించారు.

4. ఔదుంబర్. మహారాష్ట్ర లోని భిల్వాడీ రైల్వే స్టేషన్ నుండి 10 కిలోమీటర్ల దూరంలో కృష్ణా నది తీరంలో ఈ మందిరం ఉన్నది. చాతుర్మాస దీక్ష సమయంలో శ్రీ నృసింహ సరస్వతీ స్వామి వారు ఇక్కడ నివసించారు.

5. నర్సోబా వాడీ. మహారాష్ట్రలో పంచగంగ మరియు కృష్ణా నదుల సంగమ స్థానంలో ఈ మందిరం ఉన్నది. ఇక్కడ నృసింహ సరస్వతీ స్వామి వారు 12 సంవత్సరాల పాటు నివసించారు. తెంబే స్వామి వారు ఇక్కడ నుండే ప్రేరణ పొందారు.

6. గంగాపూర్. ఈ మందిరం కర్ణాటక రాష్ట్రంలో, పూనే- రాయ్ చూర్ ప్రధాన మార్గం మీద ఉన్నది.

## శ్రీ దత్తాత్రేయ స్వామి నిత్య పూజ

1. **గురుధ్యానము**

గురు మంత్ర దీక్ష ఉన్నచో గురుమంత్రాన్ని రెండు సార్లు లేదా క్రింది శ్లోకాన్ని రెండు సార్లు, గురు ముద్రతో గాని, నమస్కార ముద్రతో గాని పఠించాలి.

**గురుర్బ్రహ్మ, గురుర్విష్ణుః, గురుర్దేవో మహేశ్వరః,**

**గురుస్సాక్షాత్ పరబ్రహ్మ, తస్మైఓం శ్రీ గురవే నమః.**

2. **గణపతి ధ్యానము**

నమస్కార ముద్రతో గణపతి మంత్ర దీక్ష ఉంటే గణపతి మంత్రాన్ని నాలుగు సార్లు, లేదా క్రింది శ్లోకాన్ని ఒకసారి పఠించాలి.

**శుక్లాంబరధరం విష్ణుం, శశివర్ణం చతుర్భుజం,**

**ప్రసన్న వదనం ధ్యాయేత్, సర్వ విఘ్నోపశాంతయే.**

3. **ఆచమనము**

ఒక ఉద్ధరిణతో (స్టీలుది కాకుండా) కుడి చేతిలో నీరు పోసుకుని, క్రింది మంత్రములను ఒక్కొక్కసారి చదువుతూ, ప్రతి సారీ, పై పెదవికి నీరు తగలకుండా, లోనికి స్వీకరించాలి.

**ఐం ఆత్మ తత్వాయ స్వాహా**

**క్లీం విద్యా తత్వాయ స్వాహా**

**సౌః శివ తత్వాయ స్వాహా**

© Srividya Learning Centre | +91 808 825 6632 | srimeru999@gmail.com | www.srimeru.org

ఇప్పుడు ఈ క్రింది మంత్రాన్ని పఠిస్తూ నీటిని కుడి చేతిలో పోసుకుని, మధ్య వేలు, ఉంగరం వేలు మధ్య నుండి పళ్లెము లోనికి జార విడువ వలెను.(ఇలా చేసేటప్పుడు చేయి విదల్చడము వంటివి చేయకూడదు)

**ఐం క్లీం సౌః సర్వ తత్త్వేభ్యః స్వాహా**

**4. ప్రాణాయామము**

కుడి చేతి ఉంగరం వేలితో ఎడమ నాసికను మూసి, కుడి నాసిక ద్వారా ఊపిరి పీలుస్తూ, గాయత్రీ మంత్రాన్ని ఒకసారి ( ఓం భూర్భువస్వః తత్స వితుర్వరేణ్యం, భర్గో దేవస్య ధీమహీ, ధియోయోనః ప్రచోదయాత్) మననము చేసుకోవాలి.

కుడి బొటన వేలితో కుడి నాసికను మూసి, ఊపిరిని బంధించి, గాయత్రీ మంత్రాన్ని రెండు సార్లు మననము చేసుకోవాలి.

ఎడమ నాసికను తెరిచి, దాని ద్వారా ఊపిరిని బయటకు  వదులుతూ,గాయత్రీ మంత్రాన్ని ఒకసారి మననం చేసుకోవాలి.

చివరగా, గాలిని పూర్తిగా బయటకు పంపిన తరువాత, ఊపిరిని బంధించి(ఉచ్ఛ్వాస, నిశ్వాసములు లేకుండా) గాయత్రీ మంత్రాన్ని ఒకసారి మననము చేసుకోవాలి.

ఇదే విధముగా మరలా ఎడమ నాసిక ద్వారా ఊపిరి పీలుస్తూ పై ప్రక్రియను పునరుద్ధరించాలి. ఇది ఒక ప్రాణాయామము. ఇలా మూడు సార్లు చేసినచో, కొన్నాళ్లకు చైతన్యవంతమైన దివ్య శరీరము లభిస్తుందని శాస్త్రములు చెబుతున్నాయి.

**5. సంకల్పము**

కుడి చేతిలో పసుపు కలిపిన అక్షతలు తీసుకుని, గుప్పిట మూసి, ఎడమ అరచేయి మీద, కుడి గుప్పిటను ఉంచి, రెండింటినీ కలిపి కుడి తొడ మీద ఉంచుకొని, ఈ క్రింది సంకల్ప పాఠాన్ని చెప్పాలి.

**మమ ఉపాత్త సమస్త దురిత క్షయ ద్వారా, ఓం శ్రీ దత్తాత్రేయ పరమేశ్వరముద్దిశ్య, ఓం శ్రీ దత్తాత్రేయ పరమేశ్వర అనుగ్రహ ద్వారా, వాక్శుద్ధి, వాక్సిద్ధి యోగ్యతా సిద్ధ్యర్థ్యం, యథా శక్తి, దత్తాత్రేయ నిత్య పూజాం కరిష్యే.**

పై మంత్రం చెప్పిన పిదప అక్షతలను నీటితో పాటు ఒక పళ్లెంలో విడిచి పెట్టాలి.

© Srividya Learning Centre | +91 808 825 6632 | srimeru999@gmail.com | www.srimeru.org

## షోడశోపచారములు

1. **ధ్యానము**

కుడి చేతిలోనికి అక్షతలు తీసుకుని,

**"ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం" "ఓం శ్రీ దత్తాత్రేయ స్వామినే నమః ధ్యాయామి"** అని చెబుతూ స్వామి వారి చిత్రము పైన అక్షతలు ఉంచవలెను.

2. **ఆవాహనము**

కుడి చేతిలోనికి అక్షతలు తీసుకుని,

**"ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం" "ఓం శ్రీ దత్తాత్రేయ స్వామినే నమః ఆవాహయామి"** అని చెబుతూ, స్వామి వారి చిత్రము పైన అక్షతలు ఉంచవలెను.

3. **ఆసనము**

కుడి చేతిలోనికి అక్షతలు తీసుకుని,

**"ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం" "ఓం శ్రీ దత్తాత్రేయ స్వామినే నమః నవరత్న ఖచిత సింహాసనం సమర్పయామి"** అని చెబుతూ స్వామి వారి చిత్రము మీద అక్షతలు ఉంచవలెను.

4. **పాద్యము**

స్వామి వారి పాదములు కడుగుతున్నట్లు భావన చేస్తూ,

**"ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం" "ఓం శ్రీ దత్తాత్రేయ స్వామినే నమః పాద్యం సమర్పయామి"** అని చెబుతూ, స్వామి వారి చిత్రము పైన, పుష్పముతో నీరు చల్లవలెను.

5. **అర్ఘ్యము**

స్వామి వారి హస్తములు కడుగుతున్నట్లు భావన చేస్తూ,

**"ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం" "ఓం శ్రీ దత్తాత్రేయ స్వామినే నమః అర్ఘ్యం సమర్పయామి"** అని చెబుతూ, స్వామి వారి చిత్రము పైన పుష్పముతో నీరు చల్లవలెను.

**6. ఆచమనము**

స్వామి వారికి జలము తాగిస్తున్నట్లు భావన చేస్తూ,

**“ఓం హ్రీం డ్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర డ్రాం హ్రీం ఓం” “ఓం శ్రీ దత్తాత్రేయ స్వామినే నమః ఆచమనం సమర్పయామి”** అని చెబుతూ, ఉద్ధరిణతో నీటిని స్వామి వారి చిత్రమునకు చూపించి, ఆ జలమును మీరు స్వీకరించవలెను.

**7. స్నానము**

స్వామి వారికి స్నానము చేయిస్తున్నట్లు భావన చేస్తూ,

**“ఓం హ్రీం డ్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర డ్రాం హ్రీం ఓం” “ఓం శ్రీ దత్తాత్రేయ స్వామినే నమః స్నపయామి”** అని చెబుతూ, స్వామి వారి చిత్రము పైన, పుష్పముతో, నీరు లేదా పంచామృతమును చల్లుతూ, **“ఓం శ్రీ దత్తాత్రేయ స్వామినే నమః”** అను మంత్రమును 15 సార్లు జపించవలెను.

( పంచామృతము – ఆవు పాలు, ఆవు పెరుగు, ఆవు నెయ్యి, తేనె, మరియు చక్కెరల మిశ్రమము)

**8. వస్త్రము**

స్వామి వారికి వస్త్రము సమర్పిస్తున్నట్లు భావన చేస్తూ, కుడి చేతిలోకి పుష్పము లేదా అక్షతలు తీసుకుని

**“ఓం హ్రీం డ్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర డ్రాం హ్రీం ఓం” “ఓం శ్రీ దత్తాత్రేయ స్వామినే నమః వస్త్రం సమర్పయామి / వస్త్రార్థం పుష్పం / అక్షతాన్ సమర్పయామి”** అని చెబుతూ, ఆ పుష్పమును స్వామి వారి చిత్రము పైన ఉంచవలెను.

**9. ఆభరణము**

స్వామి వారికి ఆభరణములు సమర్పిస్తున్నట్లు భావన చేస్తూ, కుడిచేతిలోనికి పుష్పము లేదా అక్షతలు తీసుకుని,

**“ఓం హ్రీం డ్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర డ్రాం హ్రీం ఓం” “ఓం శ్రీ దత్తాత్రేయ స్వామినే నమః ఆభరణార్థే పుష్పం / అక్షతాన్ సమర్పయామి”** అని చెబుతూ ఆ పుష్పము లేదా అక్షతలను స్వామి వారి చిత్రము పైన ఉంచవలెను.

© Srividya Learning Centre | +91 808 825 6632 | srimeru999@gmail.com | www.srimeru.org

**10. గంధము**

స్వామి వారి మెడకు గంధము పూస్తున్నట్లు భావన చేస్తూ, పుష్పముతో గంధము తీసుకుని,

**"ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం" "ఓం శ్రీ దత్తాత్రేయ స్వామినే నమః గంధం సమర్పయామి"** అని చెబుతూ, స్వామి వారి చిత్రము పైన గంధము సమర్పించవలెను.

**11. కుంకుమ**

స్వామి వారికి కుంకుమ సమర్పించినట్లు భావన చేస్తూ,

**"ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం" "ఓం శ్రీ దత్తాత్రేయ స్వామినే నమః కుంకుమం సమర్పయామి"** అని చెబుతూ, స్వామి వారి చిత్రము పైన కుంకుమ సమర్పించవలెను.

ఇక్కడ పువ్వులు లేదా అక్షతలతో స్వామి వారికి పూజ చేయవలెను. పూజలో భాగంగా, ఓం శ్రీ దత్తాత్రేయ కవచం, ఓం శ్రీ దత్త హృదయం చదువవచ్చును.

**12. ధూపము**

అగరువత్తి వెలిగించి, జ్వాల ఆపివేసి,

**"ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం" "ఓం శ్రీ దత్తాత్రేయ స్వామినే నమః ధూపమాఘ్రాపయామి"** అని చెబుతూ, స్వామి వారి ధూపం చూపించవలెను.

**13. దీపము**

దీపమును చేతిలోనికి తీసుకుని, హృదయ స్థానము కంటే పైకి ఉండేటట్లుగా పట్టుకుని,

**"ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం" "ఓం శ్రీ దత్తాత్రేయ స్వామినే నమః దీపం సమర్పయామి"** అని చెబుతూ, స్వామివారికి దీపం చూపించవలెను.

**14. నైవేద్యము**

ఒక పళ్లెములో పళ్లు / పక్వాన్నములు (అప్పుడే వండిన పదార్థములు) నైవేద్యముగా ఉంచి, ఆ పళ్లెము చుట్టూ ప్రదక్షిణంగా (ఎడమ వైపు నుండి కుడివైపుకు) నీరు చల్లుతూ, క్రింద ఇవ్వబడిన మంత్రమును చెప్పవలెను.

**ఓం భూర్భువస్సువః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్**

**ఓం ఆపోజ్యోతి రసోమృతం బ్రహ్మ భూర్భువస్సువరోం**

తరువాత, **అమృతమస్తు** అని చెబుతూ, నైవేద్యంపైన ఒక చుక్క నీటిని చల్లవలెను.

తరువాత నైవేద్యం చుట్టూ నీటిని చల్లుతూ క్రింది మంత్రమును చెప్పవలెను

**అమృతో పస్తరణమసి, సత్యంత వర్తేన పరిషించామి** (పగటి పూట నైవేద్యం పెట్టేటప్పుడు)

**అమృతో పస్తరణమసి, ఋతంతాత్వర్తేన పరిషించామి** (రాత్రి పూట నైవేద్యం పెట్టేటప్పుడు)

**"ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం" "ఓం శ్రీ దత్తాత్రేయ స్వామినే నమః నైవేద్యం సమర్పయామి"** అని చెప్పి, తరువాత క్రింది మంత్రములను చదువుతూ, ఆరు సార్లు స్వామి వారికి నైవేద్యమును సమర్పించవలెను.

**ఓం ప్రాణాయ స్వాహా**

**ఓం అపానాయ స్వాహా**

**ఓం వ్యానాయ స్వాహా**

**ఓం ఉదానాయ స్వాహా**

**ఓం సమానాయ స్వాహా**

**ఓం బ్రహ్మణే స్వాహా**

ఇలా నైవేద్యం సమర్పించిన తరువాత, స్వామి వారికి నీరు త్రాగటానికి ఇస్తున్నట్లు భావన చేస్తూ, ఒక ఉద్ధరిణతో నీటిని తీసుకుని,

**మధ్యే మధ్యే పానీయం సమర్పయామి** అని చెబుతూ, ఉద్ధరిణ లోని నీటిని స్వామి వారికి చూపించి , ఆ జలమును మీరు స్వీకరించవలెను.

- తరువాత, పళ్లెం చుట్టూ అప్రదక్షిణంగా (కుడి వైపు నుండి ఎడమ వైపుకు) నీటిని చల్లుతూ, **అమృతాపిధానమసి ఉత్తరాపోశనం సమర్పయామి** అని చెప్పవలెను.
- స్వామి వారి చేతులు కడుగుతున్నట్లు భావిస్తూ, **హస్తౌ ప్రక్షాళయామి** అని చెబుతూ, ఉద్ధరిణతో నీటిని స్వామి వారికి చూపించి, పళ్లెములో విడువవలెను.

© Srividya Learning Centre | +91 808 825 6632 | srimeru999@gmail.com | www.srimeru.org

- స్వామి వారి కాళ్లు కడుగుతున్నట్లు భావిస్తూ, **పాదౌ ప్రక్షాళయామి** అని చెబుతూ, ఉద్ధరిణతో నీటిని స్వామి వారికి చూపించి, పళ్లెములో విడువవలెను.

- స్వామి వారికి త్రాగటానికి నీరు ఇస్తున్నట్లుగా భావిస్తూ, **ఆచమనీయం సమర్పయామి** అని చెబుతూ, ఉద్ధరిణతో నీటిని స్వామి వారికి చూపించి, పళ్లెములో విడువవలెను.

### 15. మంత్ర పుష్పము

పుష్పములు లేదా అక్షతలు చేతిలోనికి తీసుకుని,

**ఓం దత్తాత్రేయాయ విద్మహే అత్రి పుత్రాయ ధీమహీ తన్నో దత్తః ప్రచోదయాత్**

**ఓం హంస హంసాయ విద్మహే పరమహంసాయ ధీమహీ, తన్నోః హంసః ప్రచోదయాత్**

**"ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం" "ఓం శ్రీ దత్తాత్రేయ స్వామినే నమః మంత్రపుష్పం సమర్పయామి"** అని చెప్పి తరువాత ఆ పుష్పములు లేదా అక్షతలను స్వామివారి చిత్రముపైన ఉంచవలెను.

### 16. నీరాజనము

హారతి కర్పూరం వెలిగించి స్వామి వారికి చూపిస్తూ క్రింది మంత్రములను చెప్పవలెను.

**"ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం" "ఓం శ్రీ దత్తాత్రేయ స్వామినే నమః నీరాజనం సమర్పయామి"**

- ఇక్కడ హారతి పాట పాడవచ్చును.

- తరువాత పళ్లెములో ఒక చుక్క నీటిని విడువ వలెను.

- హారతి యొక్క ఉష్ణాన్ని (వేడిని) రెండు చేతులతోటి కళ్లకు అద్దుకుంటూ, **"రక్షాం ధారయామి"** అని చెప్పవలెను.

- చివరిగా, కుడి చేతిలోనికి అక్షతలు తీసుకుని, ఆ అక్షతల పైనుండి సన్నని ధార వలె నీటిని పోయాలి. నీరు మరియు అక్షతలు – మధ్య వేలు మరియు ఉంగరం వేళ్ల మధ్య మార్గం ద్వారా ఒక పళ్లెం లోకి ప్రవహించాలి. ఇలా చేస్తూ క్రింది మంత్రం చెప్పాలి. **"మంత్ర హీనం, క్రియా హీనం, భక్తి హీనం, శ్రద్ధా హీనం, ద్రవ్య హీనం పరమేశ్వరా, యత్ పూజితం మయా దేవ పరిపూర్ణం తదస్తుతే. మయా కృత ఓం శ్రీ దత్తాత్రేయ స్వామి నిత్య పూజా ఫలం సర్వం ఓం శ్రీ దత్తాత్రేయ స్వామి అర్పణమస్తు."**

- **ఓం పూర్ణమథః పూర్ణమిదం పూర్ణాత్ పూర్ణముదచ్యతే, పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవా అవశిష్యతే**

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

## దత్తాత్రేయ స్వామి ఉపాసనా పద్ధతి

### జపము

ఏ మంత్రమైనా మంత్ర సిద్ధి చేయాలంటే, పురశ్చరణ చేయాలి. అంటే, మంత్రములో ఎన్ని అక్షరాలు ఉన్నాయో అన్ని లక్షల జపము, దానిలో దశాంశము హోమము, హోమములో దశాంశము తర్పణము, తర్పణములో దశాంశము మార్జనము, మార్జనములో దశాంశము బ్రాహ్మణ భోజనము శాస్త్రంలో చెప్పబడ్డాయి.

సాధారణ ఉపాసకులకు ఒక లక్ష జపము, పదివేల ఆహుతుల హోమము, ఒక వేయి సార్లు తర్పణము, ఒక వంద సార్లు మార్జనము, పది మందికి భోజనము చేసుకుంటే, ఫలితం తప్పక కనబడుతుంది.

జపము మానసికంగానో(పైకి వినపడకుండా మౌనంగా, మనసులో) లేదా ఉపాంశువు గానో (పెదవులు మాత్రమే కదులుతూ, శబ్దము పైకి వినపడకుండా) లేదా వాచికము గానో( పైకి ఉచ్చరిస్తూ) చేయవచ్చును. అన్నటికన్నా మానసిక జపానికి అత్యంత ఫలితం ఉంటుందని చెప్పబడింది. కానీ ఇది బహు కష్ట సాధ్యము. ప్రాథమిక స్థితిలో వాచిక ఉపాంశువుల మధ్య జపం చేయడం ఎంతైనా ఉచితం.

దత్తాత్రేయ మంత్రము ఎప్పుడైనా చేయవచ్చును. కానీ, నదీ తీరములోనో, సముద్ర తీరములోనో, దేవాలయములోనో, యజ్ఞ ప్రదేశములోనో చేసినప్పుడు అత్యుత్తమ ఫలితాన్ని పొందవచ్చును. ముఖ్యంగా గ్రహణ సమయంలో జపాన్ని ఎట్టి పరిస్థితులలోనూ మరువకూడదు. దీక్ష పొందిన పిదప, ఏ ఒక్క రోజూ వదలకుండా జపం చేయడం అవసరం.

జపము చేసే వారు ఉచితాసనం మీద తూర్పు ముఖముగా కూర్చుని, శుచిర్భూతులై తదేక దీక్షతో జపం చేయడం మంచిది. వారు ఎరుపు రంగు వస్త్రములు కానీ, కాషాయ రంగు వస్త్రములు కానీ ధరించినప్పుడు, అత్యుత్తమమైన ఏకాగ్రతను సాధించ గలుగుతారు. జపం ప్రారంభించడానికి ముందు క్రింద ఇవ్వబడిన ఋషి,ఛందస్సు వివరాలు పఠించడం మంచిది.

అస్యశ్రీ దత్తాత్రేయ మహామంత్రస్య, బ్రహ్మ ఋషిః, గాయత్రీ ఛందః, దత్తాత్రేయో దేవతా, ఆం బీజం, హ్రీం శక్తిః, క్రోం కీలకం, దత్తాత్రేయ జపే వినియోగః

### న్యాసం

© Srividya Learning Centre | +91 808 825 6632 | srimeru999@gmail.com | www.srimeru.org

ఆం అంగుష్టాభ్యాం నమః

హ్రీం తర్జనీభ్యాం నమః

క్రీం మధ్యమాభ్యాం నమః

ఆం అనామికాభ్యాం నమః

హ్రీం కనిష్టకభ్యాం నమః

క్రీం కరతల కర పృష్టాభ్యాం నమః

ఆం హృదయాయ నమః

హ్రీం శిరసే స్వాహ్

క్రీం శిఖాయై వషట్

ఆం కవచాయహుం

హ్రీం నేత్రత్రయాయ వౌషట్

క్రీం అస్త్రాయ ఫట్

ఇతి కరన్యాస అంగన్యాసం కరిష్యే అని అంగన్యాస కరన్యాసాలు చేయాలి.

**ధ్యానం**

దత్తాత్రేయమహం వందే  యోగముద్రా విరాజితం

బ్రహ్మచర్య వ్రతాసక్తం అవధూత స్వరూపిణం

**మంత్రం**

**"ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం"**

జపము చేయడానికి జపమాల కన్నా, ఒక నిముషంలో ఎన్ని సార్లు జపము చేయగలమో లెక్క గట్టుకుని, మనకు ఉన్న సమయంలో అరగంట కానీ, గంట కానీ, జపసంఖ్య మీద దృష్టి పోనివ్వకుండా, కేవలము మంత్రము, మంత్ర అధిష్ఠాన దేవత మీదే దృష్టి నిలిపి జపము చేసి, చివరగా, జపానికి వెచ్చించిన సమయాన్ని సంఖ్యగా మార్చుకోవడం ఉత్తమం.

ఇంకొక పద్ధతి ఉన్నది. ఒక పరిమితమైన కాల వ్యవధి నిర్ణయించుకుని, అనగా 40 రోజులు, 90 రోజులు..ఇలా కాల వ్యవధిని నిర్ణయించుకుని, ఈ కాలములో ఒక లక్ష జపం చేయడము వలన సంకల్ప సిద్ధి, క్రమశిక్షణతో కూడినటువంటి ఉపాసనను సాధించగలము.

ఈ పద్ధతిలో జపం చేస్తున్నప్పుడు, కొన్ని నియమాలు పాటించడం మంచిది.

1. ప్రతి రోజూ జపము ఒకే స్థలములో, ఒకే సమయములో, వీలైతే ఒకే ఆసనంలో చేయాలి. స్థలము, సమయములను మార్చకూడదు.

2. ప్రతి రోజూ చేస్తున్న జపము సాధ్యమైనంతవరకు సమముగా ఉండాలి. అనగా, ఒక రోజుకు 2 వేల జపం చేయాలని నిర్ణయించుకున్నప్పుడు, అదే సంఖ్యను రోజూ కొనసాగించాలి. ఒక వేళ జప సంఖ్య ఎప్పుడైనా పెంచినట్లైతే, ఆ పెంచిన సంఖ్యను కొనసాగించాలి. ఇటువంటి నియమాలు మనలో సాధనా క్రమశిక్షణను వృద్ధి చేస్తాయి.

జపము చేయడానికి ముందు, అందరూ సర్వ సాధారణంగా చెప్పే, గురుధ్యానము, గణపతి ధ్యానము, ఆచమనము, ప్రాణాయామము, సంకల్పము చేసుకోవాలి(వివరాలు తదుపరి పేజీలలో ఇవ్వబడ్డాయి)

## తర్పణములు

తర్పయతి ఇతి తర్పణము . భగవంతునికి మన ఆనందాన్ని కృతజ్ఞతను అర్పించుకొనడమే తర్పణము. మనలో చాలామందికి తర్పణము అంటే, పితృ దేవతలే గుర్తుకు వస్తారు. కానీ, తర్పణములలో దేవ తర్పణము, ఋషి తర్పణము, పితృ తర్పణము అని మూడు రకములు ఉన్నవి. తర్పణ జలము, కుడి చేతి మధ్య వేలు, ఉంగరం వేలు మధ్య నుండి విడిచి పెట్టినప్పుడు అది దేవ తర్పణము అవుతుంది. అదే అరచేతి ఎడమ పక్కనుండి (అనగా చిటికెన వేలు దిగువ భాగము నుండి విడిచి పెట్టినప్పుడు అది ఋషి తర్పణము అవుతుంది. అదే కుడి చేతిని పెడమరచి, బొటన వేలి నుండి నీటిని విడిచిపెట్టినప్పుడు అది పితృ తర్పణము అవుతుంది. ఏ తర్పణమైనా, తర్పణ భావము ఒకటే అని గమనించాలి.

దత్తాత్రేయ తర్పణాలకు సుగంధ జలాలను గానీ, పంచామృతాలను గానీ వాడడం మంచిది. సుగంధ జలాలలో, ఏలకుల పొడి, పసుపు, గంధము, పచ్చ కర్పూరము, జాజికాయ జాపత్రుల పొడి, పన్నీరు మొదలగు వాటిని కలిపి ఉపయోగించాలి. మిగిలిన వస్తువులు దొరికినా, దొరకకపోయినా, పసుపు, గంధము మాత్రము తప్పనిసరిగా ఉండాలి.

తర్పణ పద్ధతి ఈ క్రింది విధంగా ఉంటుంది.

6. గురుధ్యానము

గురు మంత్ర దీక్ష ఉన్నచో గురుమంత్రాన్ని రెండు సార్లు లేదా క్రింది శ్లోకాన్ని రెండు సార్లు, గురు ముద్రతో గానీ, నమస్కార ముద్రతో గానీ పఠించాలి.

గురుర్బ్రహ్మా, గురుర్విష్ణుః, గురుర్దేవో మహేశ్వరః,

గురుస్సాక్షాత్ పరబ్రహ్మా, తస్మైశ్రీ గురవే నమః.

7. గణపతి ధ్యానము

నమస్కార ముద్రతో గణపతి మంత్ర దీక్ష ఉంటే గణపతి మంత్రాన్ని నాలుగు సార్లు, లేదా క్రింది శ్లోకాన్ని ఒకసారి పఠించాలి.

శుక్లాంబరధరం విష్ణుం, శశివర్ణం చతుర్భుజం,

ప్రసన్న వదనం ధ్యాయేత్, సర్వ విఘ్నోపశాంతయే.

8. ఆచమనము

ఒక ఉద్ధరిణతో (స్టీలుది కాకుండా) కుడి చేతిలో నీరు పోసుకుని, క్రింది మంత్రములను ఒక్కొక్కసారి చదువుతూ, ప్రతి సారీ, పై పెదవికి నీరు తగలకుండా, లోనికి స్వీకరించాలి.

ఐం ఆత్మ తత్త్వాయ స్వాహా

క్లీం విద్యా తత్త్వాయ స్వాహా

సౌః శివ తత్త్వాయ స్వాహా

ఇప్పుడు ఈ క్రింది మంత్రాన్ని పఠిస్తూ నీటిని కుడి చేతిలో పోసుకుని, మధ్య వేలు, ఉంగరం వేలు మధ్య నుండి పళ్లెము లోనికి జార విడువ వలెను.(ఇలా చేసేటప్పుడు చేయి విదల్చడము వంటివి చేయకూడదు)

ఐం క్లీం సౌః సర్వ తత్త్వేభ్యః స్వాహా

9. ప్రాణాయామము

కుడి చేతి ఉంగరం వేలితో ఎడమ నాసికను మూసి, కుడి నాసిక ద్వారా ఊపిరి పీలుస్తూ, గాయత్రీ మంత్రాన్ని ఒకసారి ( ఓం భూర్భువస్వః తత్స వితుర్వరేణ్యం, భర్గో దేవస్య ధీమహీ, ధియోయోనః ప్రచోదయాత్) మననము చేసుకోవాలి.

© Srividya Learning Centre | +91 808 825 6632 | srimeru999@gmail.com | www.srimeru.org

కుడి బొటన వేలితో కుడి నాసికను మూసి, ఊపిరిని బంధించి, గాయత్రీ మంత్రాన్ని రెండు సార్లు మననము చేసుకోవాలి.

ఎడమ నాసికను తెరిచి, దాని ద్వారా ఊపిరిని బయటకు  వదులుతూ,గాయత్రీ మంత్రాన్ని ఒకసారి మననం చేసుకోవాలి.

చివరగా, గాలిని పూర్తిగా బయటకు పంపిన తరువాత, ఊపిరిని బంధించి(ఉచ్ఛ్వాస, నిశ్వాసములు లేకుండా) గాయత్రీ మంత్రాన్ని ఒకసారి మననము చేసుకోవాలి.

ఇదే విధముగా మరలా ఎడమ నాసిక ద్వారా ఊపిరి పీలుస్తూ పై ప్రక్రియను పునరుద్ధరించాలి. ఇది ఒక ప్రాణాయామము. ఇలా మూడు సార్లు చేసినచో, కొన్నాళ్లకు చైతన్యవంతమైన దివ్య శరీరము లభిస్తుందని శాస్త్రములు చెబుతున్నాయి.

10. సంకల్పము

కుడి చేతిలో పసుపు కలిపిన అక్షతలు తీసుకుని, గుప్పిట మూసి, ఎడమ అరచేయి మీద, కుడి గుప్పిటను ఉంచి, రెండింటినీ కలిపి కుడి తొడ మీద ఉంచుకొని, ఈ క్రింది సంకల్ప పాఠాన్ని చెప్పాలి.

మమ ఉపాత్త సమస్త దురిత క్షయ ద్వారా, శ్రీ దత్తాత్రేయ పరమేశ్వరముద్దిశ్య, శ్రీ దత్తాత్రేయ పరమేశ్వర అనుగ్రహ ద్వారా, వాక్శుద్ధి, వాక్సిద్ధి యోగ్యతా సిద్ధ్యర్థ్యం, యథా శక్తి, దత్తాత్రేయ తర్పణం కరిష్యే.

పై మంత్రం చెప్పిన పిదప అక్షతలను నీటితో పాటు ఒక పళ్లెంలో విడిచి పెట్టాలి.

క్రింద కనబరచినదత్తాత్రేయ యంత్రాన్ని ముద్రించుకొని, దానిని laminate చేసుకుని, ఆ యంత్రానికి తర్పణాలు చేయవచ్చును. లేక, పంచ లోహములు, లేదా రాగితో చేసిన యంత్రాన్ని ఉపయోగించవచ్చును. అన్నిటికన్నా ప్రశస్తమైనది ఏమిటంటే, గంధముతో కానీ, విభూది మరియు గంధముల మిశ్రమంతో కానీ, శివలింగాకారం చేసి, దానిపైన తర్పణములు చేయవచ్చును.

**<u>తర్పణ విధానము</u>**

తర్పణములు క్రింద వివరించిన విధముగా చేయవలెను.

ఆవాహనం

అక్షతలు కుడిచేతిలో పట్టుకుని, పిడికిలి మూసి, హృదయ స్థానము దగ్గర ఉంచుకొని, దత్తాత్రేయ మంత్రమును మూడు సార్లు చదివి( మంత్రము గురు ముఖతః దీక్ష పొందటం మంచిది), దత్తాత్రేయ స్వామి ఆవాహయామి అని అక్షతలు యంత్రము మీద లేదా గంధ విభూది మిశ్రమములతో చేసిన శివలింగం మీద విడువ వలెను. ఈ చర్యలో అక్షతలు జారవిడువ వలెను కానీ, చేతులు విదిలించరాదు.

ఒక పాత్ర యందు శుద్ధ జలమును తీసుకుని, అందులో పచ్చ కర్పూరం, యాలకుల పొడి, జాజికాయ, జాపత్రి పొడి, గంధము, మొదలైన వాటిని కలుపుకొని సుగంధ జలాన్ని తయారు చేసుకోవాలి. కుడి చేతియందు ఒక ఉద్ధరిణతో ఆ సుగంధ జలాన్ని తీసుకొని, దత్తాత్రేయ మంత్రముతో పదహారు తర్పణాలు క్రింది విధంగా చేయవలెను.

ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

అని 16 తర్పణములు చేయవలెను.

దీని తరువాత, దిగువనివ్వబడిన తర్పణాలు చేయవలెను.

17. ఓం స్వాహా తర్పయామి నమః

18. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

19. హ్రీం స్వాహా తర్పయామి నమః

20. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

21. ద్రాం స్వాహా తర్పయామి నమః

22. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

23. దత్తాత్రేయ స్వాహా తర్పయామి నమః

24. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

25. హరేకృష్ణ స్వాహా తర్పయామి నమః

26. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

27. ఉన్మత్తానంద దాయక  స్వాహా తర్పయామి నమః

28. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

29. దిగంబర మునే స్వాహా తర్పయామి నమః

30. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

31. బాల పిశాచ జ్ఞాన సాగర స్వాహా తర్పయామి నమః

32. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

33. ద్రాం స్వాహా తర్పయామి నమః

34. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

35. హ్రీం స్వాహా తర్పయామి నమః

36. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

37. ఓం స్వాహా తర్పయామి నమ-

38. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

39. అం స్వాహా తర్పయామి నమః

40.  ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

41. ఆం స్వాహా తర్పయామి నమః

42. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

43. ఇం స్వాహ్ తర్పయామి నమః

44. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

45. ఈం స్వాహ్ తర్పయామి నమః

46. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

47. ఉం స్వాహ్ తర్పయామి నమః

48. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

49. ఊం స్వాహ్ తర్పయామి నమః

50. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

51. ఋం (అఋం) స్వాహ్ తర్పయామి నమః

52. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

53. అౠం(అరూం)  స్వాహ్ తర్పయామి నమః

54. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

55. ఌం (అలుం) స్వాహ్ తర్పయామి నమః

56. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

57. ౡం (అలూం) స్వాహ్ తర్పయామి నమః

58. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

© Srividya Learning Centre | +91 808 825 6632 | srimeru999@gmail.com | www.srimeru.org

59. ఏం స్వాహా తర్పయామి నమః

60. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

61. ఐం స్వాహా తర్పయామి నమః

62. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

63. ఓం స్వాహా తర్పయామి నమః

64. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

65. ఔం స్వాహా తర్పయామి నమః

66. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

67. అః స్వాహా తర్పయామి నమః

68. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

69. అఃం (అహమ్) స్వాహా తర్పయామి నమః

70. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

71. అఃం (అహమ్)   అహమ్ స్వాహా తర్పయామి నమః

72. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

73. అః స్వాహా తర్పయామి నమః

74. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

75. ఔం స్వాహా తర్పయామి నమః

76. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

77.ఓం స్వాహా తర్పయామి నమః

78. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

79. ఐం స్వాహా తర్పయామి నమః

80. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

81. ఏం స్వాహా తర్పయామి నమః

82. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

83. ౡం (అలూం) స్వాహా తర్పయామి నమః

84. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

85. ఌం (అలుం) స్వాహా తర్పయామి నమః

86. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

87. ౠం(అరూం)  స్వాహా తర్పయామి నమః

88. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

89. ఋం  (అరుం) స్వాహా తర్పయామి నమః

90. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

91. ఊం స్వాహా తర్పయామి నమః

92. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

93. ఉం స్వాహ్ తర్పయామి నమః

94. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

95. ఈం స్వాహ్ తర్పయామి నమః

96. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

97. ఇం స్వాహ్ తర్పయామి నమః

98. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

99. ఆం స్వాహ్ తర్పయామి నమః

100. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

101. అం స్వాహ్ తర్పయామి నమః

102. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

103. బ్రహ్మాణే స్వాహ్ తర్పయామి నమః

104. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

105. విష్ణవే స్వాహ్ తర్పయామి నమః

106. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

107. మహేశ్వర స్వాహ్ తర్పయామి నమః

108. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం తర్పయామి నమః

ఇప్పుడు తర్పణము చేసిన జలమును తీసుకుని, శిరస్సు మీద చల్లుకుంటూ, క్రింది మంత్రాన్ని పఠించాలి.

© Srividya Learning Centre | +91 808 825 6632 | srimeru999@gmail.com | www.srimeru.org

వాక్శుద్ధి, వాక్సిద్ధి, భక్తి జ్ఞాన వైరాగ్య, గాఢ బద్ధ కర్మ పాశ నివృత్తి, సమస్త పాప క్షయ సహిత ఆత్మ సంస్కార సిద్ధ్యర్థం దత్తాత్రేయ తర్పణ తీర్థం స్వీకురుష్వ

పై మంత్రం తోనే కుడి చేతిలో తీర్థాన్ని తీసుకుని, ప్రసాదంలా స్వీకరించాలి.

ఇతి శివం.

## దత్తాత్రేయ హోమం

హోమం చేయడానికి, రాగి లేదా ఇత్తడి హోమగుండం(1బై1 లేదా 2బై2) ఏర్పాటు చేసుకోవాలి. వసతి ఉన్నచో, 30 ఇటుకలతో , వరుసకు 10 ఇటుకలు చొప్పున మూడు వరుసలలో పెద్ద హోమ గుండాన్ని ఏర్పాటు చేసుకొనవచ్చును. ఇటుకలు పేర్చునప్పుడు, తూర్పు పడమరలలో మూడు ఇటుకలు, ఉత్తర దక్షిణములలో రెండు ఇటుకలు ఉండేటట్లు చూసుకోవాలి. పై వరుసలలో పెట్టే ఇటుకలు కట్టుబడి పద్ధతిలో అమర్చుకోవాలి.

ఏ హోమగుండంలోనైనా ముందుగా కాస్త ఇసుక పేర్చుకొని, దాని పైన ఒక గుప్పెడు బియ్యపు పిండి వేసి, చతురస్రంగా సర్దాలి. హోమగుండం ఎంత పెద్దదైనా, ఈ చతురస్రం కొలత ఒక జానెడు కంటే ఎక్కువ ఉండరాదు. ఇందులో,దిగువ కనబరచిన విధంగా, ఒక అగరువత్తితో కానీ, దర్భతో గానీ, ఆరు గీతలు గీయాలి.

(బొమ్మ గీయవలెను)

పై గీతలు గీసేటప్పుడు దిగువ మంత్రాలు చెప్పాలి.

1. బ్రహ్మణే నమః
2. యమాయ నమః
3. సోమాయ నమః
4. రుద్రాయ నమః
5. విష్ణవే నమః
6. ఇంద్రాయ నమః

పై గీతలు గీసిన తరువాత, వాటిపై, వరుసకు మూడు చొప్పున మూడు వరుసలలో త్రికోణాకారములో సమిధలను పేర్చుకోవాలి. ఈ త్రికోణము హోమం చేసే కర్త వైపుకి అనగా, పడమర వైపుకి తిరిగి ఉండాలి.

ఈ త్రికోణాకార సమిథల మధ్యలో ఒక కర్పూరపు ముద్దను ఉంచాలి.

హోమగుండమును ఏర్పాటు చేసుకున్న తరువాత, దిగువ కనబరచిన హోమ ప్రక్రియ ప్రారంభించాలి.

1.గురుధ్యానము

గురు మంత్ర దీక్ష ఉన్నచో గురుమంత్రాన్ని రెండు సార్లు లేదా క్రింది శ్లోకాన్ని రెండు సార్లు, గురు ముద్రతో గానీ, నమస్కార ముద్రతో గానీ పఠించాలి.

గురుర్బ్రహ్మా, గురుర్విష్ణుః, గురుర్దేవో మహేశ్వరః,

గురుస్సాక్షాత్ పరబ్రహ్మా, తస్మైశ్రీ గురవే నమః.

2.గణపతి ధ్యానము

నమస్కార ముద్రతో గణపతి మంత్ర దీక్ష ఉంటే గణపతి మంత్రాన్ని నాలుగు సార్లు, లేదా క్రింది శ్లోకాన్ని ఒకసారి పఠించాలి.

శుక్లాంబరధరం విష్ణుం, శశివర్ణం చతుర్భుజం,

ప్రసన్న వదనం ధ్యాయేత్, సర్వ విఘ్నోపశాంతయే.

3.ఆచమనము

ఒక ఉద్ధరిణతో (స్టీలుది కాకుండా) కుడి చేతిలో నీరు పోసుకుని, క్రింది మంత్రములను ఒక్కొక్కసారి చదువుతూ, ప్రతి సారీ, పై పెదవికి నీరు తగలకుండా, లోనికి స్వీకరించాలి.

ఐం ఆత్మ తత్వాయ స్వాహా

క్లీం విద్యా తత్వాయ స్వాహా

సౌః శివ తత్వాయ స్వాహా

ఇప్పుడు ఈ క్రింది మంత్రాన్ని పఠిస్తూ నీటిని కుడి చేతిలో పోసుకుని, మధ్య వేలు, ఉంగరం వేలు మధ్య నుండి పళ్లెము లోనికి జార విడువ వలెను.(ఇలా చేసేటప్పుడు చేయి విదల్చడము వంటివి చేయకూడదు)

ఐం క్లీం సౌః సర్వ తత్వేభ్యః స్వాహా

4.ప్రాణాయామము

© Srividya Learning Centre | +91 808 825 6632 | srimeru999@gmail.com | www.srimeru.org

కుడి చేతి ఉంగరం వేలితో ఎడమ నాసికను మూసి, కుడి నాసిక ద్వారా ఊపిరి పీలుస్తూ, గాయత్రీ మంత్రాన్ని ఒకసారి ( ఓం భూర్భువస్వః తత్స వితుర్వరేణ్యం, భర్గో దేవస్య ధీమహీ, ధియోయోనః ప్రచోదయాత్) మననము చేసుకోవాలి.

కుడి బొటన వేలితో కుడి నాసికను మూసి, ఊపిరిని బంధించి, గాయత్రీ మంత్రాన్ని రెండు సార్లు మననము చేసుకోవాలి.

ఎడమ నాసికను తెరిచి, దాని ద్వారా ఊపిరిని బయటకు వదులుతూ,గాయత్రీ మంత్రాన్ని ఒకసారి మననం చేసుకోవాలి.

చివరగా, గాలిని పూర్తిగా బయటకు పంపిన తరువాత, ఊపిరిని బంధించి(ఉచ్ఛ్వాస, నిశ్వాసములు లేకుండా) గాయత్రీ మంత్రాన్ని ఒకసారి మననము చేసుకోవాలి.

ఇదే విధముగా మరలా ఎడమ నాసిక ద్వారా ఊపిరి పీలుస్తూ పై ప్రక్రియను పునరుద్ధరించాలి. ఇది ఒక ప్రాణాయామము. ఇలా మూడు సార్లు చేసినచో, కొన్నాళ్లకు చైతన్యవంతమైన దివ్య శరీరము లభిస్తుందని శాస్త్రములు చెబుతున్నాయి.

5.సంకల్పము

కుడి చేతిలో పసుపు కలిపిన అక్షతలు తీసుకుని, గుప్పిట మూసి, ఎడమ అరచేయి మీద, కుడి గుప్పిటను ఉంచి, రెండింటినీ కలిపి కుడి తొడ మీద ఉంచుకొని, ఈ క్రింది సంకల్ప పాఠాన్ని చెప్పాలి.

మమ ఉపాత్త సమస్త దురిత క్షయ ద్వారా, శ్రీ దత్తాత్రేయ పరమేశ్వరముద్దిశ్య, శ్రీ దత్తాత్రేయ పరమేశ్వర అనుగ్రహ ద్వారా, వాక్శుద్ధి, వాక్సిద్ధి యోగ్యతా సిద్ధ్యర్థ్యం, యథా శక్తి, దత్తాత్రేయ హవనం కరిష్యే.

పై మంత్రం చెప్పిన పిదప అక్షతలను నీటితో పాటు హోమగుండంలో విడిచి పెట్టాలి.

ఒక పళ్లెము(ఇత్తడి లేక రాగి) లో కర్పూరం తీసుకుని, దానిని వెలిగించి, ముఖ సమృద్ధిగా, అనగా ముఖమునకు ఎదురుగా పట్టుకుని, ఉచ్ఛ స్వరముతో గాయత్రీ మంత్రాన్ని 3 సార్లు పఠించాలి. మూడవ సారి పఠిస్తున్నప్పుడు పళ్లెములో వెలుగుతున్న కర్పూరాన్ని సమిథల మధ్యలో ఉంచాలి. మరికొన్ని సమిథలను అగ్ని మీద పేర్చి, అగ్నిని బాగా ప్రజ్వలింపజేయాలి.

**అగ్నిదేవతా ఆవాహన**

తరువాత, కుడి చేతితో అక్షతలు తీసుకుని, దిగువ మంత్రాన్ని చెప్పాలి.

“అగ్నిం దూతం వృణీమహే, హోతారం విశ్వ వేధసం,

అస్య యజ్ఞస్య సుక్రతుం, రాం రీం రూం రైం రౌం రః రమలవరయూం అగ్ని మండలాయ నమః అగ్నిం ఆవాహయామి”

పిదప అక్షతలను అగ్నిలో వేసి, అగ్ని దేవతను ఆవాహనం చేయాలి.

**అగ్ని దేవతకు ఆరు ఉపచారములు.**

1. అగ్ని దేవతా ప్రీత్యర్థం గంధం సమర్పయామి అని అగ్నిలో గంధం వేయాలి.
2. అగ్ని దేవతా ప్రీత్యర్థం పుష్పం సమర్పయామి అని అగ్నిలో పుష్పం వేయాలి.
3. అగ్ని దేవతా ప్రీత్యర్థం ధూపం సమర్పయామి అని అగ్నిదేవతకు ధూపం చూపించి అగ్నిలో ధూపం వేయాలి.
4. అగ్ని దేవతా ప్రీత్యర్థం దీపం సమర్పయామి అని అగ్ని దేవతకు దీపం చూపించాలి.
5. అగ్ని దేవతా ప్రీత్యర్థం నైవేద్యం సమర్పయామి అని అగ్ని దేవతకు నైవేద్యం చేయాలి.

   ఒక పళ్లెంలో బాదం పప్పు, జీడి పప్పు, ఎండు ద్రాక్ష (డ్రై ఫ్రూట్స్) తీసుకుని,

   ఓం భూర్భువస్సువః తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి, ధియోయోనః ప్రచోదయాత్

   అని చదువుతూ, పళ్లెము చుట్టూరా ఉద్ధరిణతో శుద్ధ జలాన్ని ప్రదక్షిణంగా చల్లాలి.

   తరువాత, అమృతమస్తు అని పదార్థం మీద నీటిని చల్లాలి.

   అమృతోపస్తరణమసి అని ఇంతకు ముందు చెప్పినట్లు నీటిని ప్రదక్షిణంగా చల్లాలి.

   తరువాత, క్రింది మంత్రములను చదువుతూ, ఒక్కొక్క మంత్రానికి ఒక్కొక్క సారి చొప్పున ఆరు సార్లు ఈ పదార్థములన్నింటినీ అగ్ని దేవతకు సమర్పించాలి(అగ్నిలో వేయాలి).

   1. ఓం ప్రాణాయ స్వాహా
   2. ఓం అపానాయ స్వాహా
   3. ఓం వ్యానాయ స్వాహా

4. ఓం ఉదానాయ స్వాహా

5. ఓం సమానాయ స్వాహా

6. ఓం బ్రహ్మణే స్వాహా

తరువాత, మధ్యే మధ్యే పానీయం సమర్పయామి అని చెబుతూ ఉద్ధరిణతో శుద్ధ జలాన్ని ఒక పళ్లెంలో వదిలిపెట్టాలి.

తరువాత నైవేద్యానంతరం ఉత్తర ఔపోశనం కల్పయామి అని చెబుతూ ఉద్ధరిణతో శుద్ధ జలాన్ని పళ్లెం చుట్టూరా అప్రదిక్షణంగా చల్లాలి.

తరువాత, హస్తౌ ప్రక్షాళయామి అని చెబుతూ ఉద్ధరిణతో శుద్ధ జలాన్ని ఒక పళ్లెంలో వదిలిపెట్టాలి.

తరువాత, పాదౌ ప్రక్షాళయామి అని చెబుతూ ఉద్ధరిణతో శుద్ధ జలాన్ని ఒక పళ్లెంలో వదిలిపెట్టాలి.

తరువాత, ముఖే శుద్ధ ఆచమనీయం సమర్పయామి అని చెబుతూ ఉద్ధరిణతో శుద్ధ జలాన్ని ఒక పళ్లెంలో వదిలిపెట్టాలి.

**<u>దత్తాత్రేయ ఆవాహన (హోమ దేవత)</u>**

ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం దత్తాత్రేయం ఆవాహయామి అని అక్షతలు అగ్నిలో వేసి దత్తాత్రేయ స్వామి వారిని అగ్నిలో ఆవాహనం చేయాలి.

**<u>హోమ దేవతకు ఆరు ఉపచారములు.</u>**

1. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం దత్తాత్రేయ ప్రీత్యర్థం గంధం సమర్పయామి అని అగ్నిలో గంధం వేయాలి.

2. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం దత్తాత్రేయ ప్రీత్యర్థం పుష్పం సమర్పయామి అని అగ్నిలో పుష్పం వేయాలి.

3. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం దత్తాత్రేయ ప్రీత్యర్థం ధూపం సమర్పయామి అని అగ్నికి ధూపం చూపించి అగ్నిలో ధూపం వేయాలి.

3. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం దత్తాత్రేయ ప్రీత్యర్థం దీపం సమర్పయామి అని అగ్నికి దీపం చూపించాలి.

4. ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం దత్తాత్రేయ ప్రీత్యర్థం నైవేద్యం సమర్పయామి అని అగ్నికి నైవేద్యం చేయాలి.

ఒక పళ్లెంలో బాదం పప్పు, జీడి పప్పు, ఎండు ద్రాక్ష (డ్రై ఫ్రూట్స్) తీసుకుని,

ఓం భూర్భువస్సువః తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి, ధియోయోనః ప్రచోదయాత్

అని చదువుతూ, పళ్లెము చుట్టూరా ఉద్ధరిణతో శుద్ధ జలాన్ని ప్రదక్షిణంగా చల్లాలి.

తరువాత, అమృతమస్తు అని పదార్థం మీద నీటిని చల్లాలి.

అమృతోపస్తరణమసి అని ఇంతకు ముందు చెప్పినట్లు నీటిని ప్రదక్షిణంగా చల్లాలి.

తరువాత, క్రింది మంత్రములను చదువుతూ, ఒక్కొక్క మంత్రానికి ఒక్కొక్క సారి చొప్పున ఆరు సార్లు ఈ పదార్థములన్నింటినీ అగ్నికి సమర్పించాలి(అగ్నిలో వేయాలి).

1. ఓం ప్రాణాయ స్వాహా
2. ఓం అపానాయ స్వాహా
3. ఓం వ్యానాయ స్వాహా
4. ఓం ఉదానాయ స్వాహా
5. ఓం సమానాయ స్వాహా
6. ఓం బ్రహ్మణే స్వాహా

తరువాత, మధ్యే మధ్యే పానీయం సమర్పయామి అని చెబుతూ ఉద్ధరిణతో శుద్ధ జలాన్ని ఒక పళ్లెంలో వదిలిపెట్టాలి.

తరువాత నైవేద్యానంతరం ఉత్తర ఔపోశనం కల్పయామి అని చెబుతూ ఉద్ధరిణతో శుద్ధ జలాన్ని పళ్లెం చుట్టూరా అప్రదిక్షణంగా చల్లాలి.

తరువాత, హస్తౌ ప్రక్షాళయామి అని చెబుతూ ఉద్ధరిణతో శుద్ధ జలాన్ని ఒక పళ్లెంలో వదిలిపెట్టాలి.

© Srividya Learning Centre | +91 808 825 6632 | srimeru999@gmail.com | www.srimeru.org

తరువాత, పాదౌ ప్రక్షాళయామి అని చెబుతూ ఉద్ధరిణతో శుద్ధ జలాన్ని ఒక పళ్లెంలో వదిలిపెట్టాలి.

తరువాత, ముఖే శుద్ధ ఆచమనీయం సమర్పయామి అని చెబుతూ ఉద్ధరిణతో శుద్ధ జలాన్ని ఒక పళ్లెంలో వదిలిపెట్టాలి.

**ఆజ్య సంస్కారం**

ఇత్తడి లేక రాగి పాత్రలో హోమానికి సరిపడే ఆజ్యాన్ని తీసుకుని, రెండు దర్భలుగాని, రెండు అగరువత్తులు గాని, ఆజ్యంలో ముంచి పట్టుకుని,

ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం

అనే మూల మంత్రాన్ని ఏడు సార్లు పఠించాలి( అగ్ని దేవతకు ఏడు నాలుకలు కాబట్టి, ఏడు నాలుకలమీద పడే ఆజ్యాన్ని ఏడు సార్లు శుద్ధి చేస్తున్నట్లుగా భావన చేయాలి)

తరువాత, ఆజ్య పాత్ర దిగువన ఈ దర్భలను గానీ అగరువత్తులను గానీ ఉంచి, దర్భాసనం సమర్పించినట్లు భావించాలి.

**స్రుక్ స్రువ సంస్కారం**

స్రుక్ స్రువాలను(ఆజ్యమును సమర్పించడానికి ఉపయోగించే ప్రత్యేక చెక్క గరిటెలు) ఎడమ చేతిలో పట్టుకుని, కుడి ఉంగరపు వేలితో శుద్ధ జలాన్ని తాకి, దత్తాత్రేయ మూల మంత్రాన్ని పఠిస్తూ, స్రుక్ స్రువాలను ఒక్కొక్కటిగా, మొదలు నుండి చివర దాకా తుడవాలి(శుద్ధి చేయాలి).

**ప్రధాన హోమం**

గురుమంత్ర దీక్ష ఉన్నచో, గురుమంత్రానికి చివర స్వాహా చేర్చి పఠిస్తూ, రెండు సార్లు ఆజ్య ఆహుతులు సమర్పించాలి (అనగా నెయ్యి వెయ్యాలి). గురుమంత్ర దీక్ష లేనిచో,

గురుబ్రహ్మా గురుర్విష్ణుః గురుదేవో మహేశ్వరః

గురుస్సాక్షాత్ పరబ్రహ్మా తస్మైశ్రీ గురవేనమః స్వాహా అన్న మంత్రంతో రెండు ఆజ్యాహుతులు సమర్పించాలి.

తరువాత, గణపతి మంత్ర దీక్ష ఉన్నచో, గణపతి మంత్రం చివర స్వాహా అని చేర్చి, గణపతికి నాలుగు లాజ ఆహుతులు(పేలాలు) సమర్పించాలి. గణపతి మంత్ర దీక్ష లేనిచో,

ఓం గం గణపతయే నమః స్వాహా

అన్న మంత్రంతో గణపతికి నాలుగు లాజ ఆహుతులు(పేలాలు) సమర్పించాలి.

© Srividya Learning Centre | +91 808 825 6632 | srimeru999@gmail.com | www.srimeru.org

తరువాత, ముందుగా సంకల్పించుకున్న సంఖ్య ప్రకారం, 16 కానీ, 108 కానీ ఆహూతులు దత్తాత్రేయ మంత్రముతో స్వాహా అని అనుసంధానము చేసి, అనగా

ఓం హ్రీం ద్రాం దత్తాత్రేయ హరేకృష్ణ ఉన్మత్తానంద దాయక దిగంబర మునే బాల పిశాచ జ్ఞాన సాగర ద్రాం హ్రీం ఓం స్వాహా

అని ఆజ్యాహుతులు కానీ, లాజ ఆహుతులు కానీ, లేదా, దిగువ ఇవ్వబడిన ఏ హోమ పదార్థములైనా సమర్పించాలి.

1. హవిస్సు(బియ్యము, పెసరపప్పు, జీలకర్ర కలిపి వండిన ప్రత్యేక హోమ పదార్థము)
2. విభూది
3. గంధము
4. తెల్ల ఆవాలు
5. తేనె
6. జాజికాయ, జాపత్రి మిశ్రమం
7. నల్ల నువ్వులు, బియ్యము(1-2 నిష్పత్తిలో) చేర్చిన మిశ్రమం
8. పచ్చ కర్పూరం, ఏలకులు పొడి మిశ్రమం
9. బిల్వ పత్రాలు
10. సంపెంగ పుష్పాలు
11. బ్రాహ్మీ పత్రములు
12. ఇంకా

**<u>పూర్ణాహుతి</u>**

మయాకృత హోమ ప్రతిష్ఠాపన సిద్ధ్యర్థం మహా వ్యాహృతి హవనం కరిష్యే

అని సంకల్పించి దిగువ కనబరచిన మంత్రములను చెబుతూ నాలుగు ఆజ్యాహుతులను(స్వాహా అని పలుకుతున్నప్పుడు) సమర్పించాలి.

1. ఓం భూరగ్నయేచ పృథివ్యైచ మహతేచ స్వాహా అగ్నయే పృథివ్యై మహతే ఇదం న మమ

2. ఓం భువో వాయవేచ అంతరిక్షాయచ మహతేచ స్వాహా వాయవే అంతరిక్షాయచ మహతే ఇదం న మమ

3. ఓం సువరాదిత్యాయచ దివేచ మహతేచ స్వాహా ఆదిత్యాయచ దివేచ మహతే ఇదం న మమ

4. ఓం భూర్భువస్సువః చంద్రమసేచ నక్షత్రేభ్యశ్చ దిగ్భ్యశ్చ మహతేచ స్వాహా చంద్రమసే నక్షత్రేభ్యో దిగ్భ్యో మహతే ఇదం న మమ

తరువాత, ఒక రాగి పళ్లెములో పూర్ణాహుతి ద్రవ్యములు ఏర్పాటు చేసుకొనవలెను.

<u>**పూర్ణాహుతి ద్రవ్యముల వివరము**</u>

ఎండు కొబ్బరి కొరిడీ, రెండు తమలపాకులు, వక్క, గంధము, పసుపు, విభూది, కుంకుమ, చిల్లర పైసలు, ఒక పండు(అరటి పండు గానీ, యాపిల్ పండు గానీ ఏదైనా ఫలము),జాజికాయ, జాపత్రి, ఏలకులు, పచ్చ కర్పూరం, జీడిపప్పు, బాదం పప్పు, పిస్తా పప్పు, ఎండు ద్రాక్ష. ఇవన్నీ ఒక కాటన్ ఉత్తరీయంలో కానీ, కాటన్ పంచ లో కానీ, వేసి పెట్టుకోవాలి.

లేచి నిలుచుని, పూర్ణాహుతి ద్రవ్యములు కలిగిన పళ్లెమును పట్టుకుని, ఈ పూర్ణాహుతి ద్రవ్యముల పైన 12 సార్లు ఆజ్యమును వేస్తూ, వీలైతే సంస్కృతంలో సంఖ్యలను లెక్కపెట్టాలి ( ఏకం, ద్వే, త్రిణీ, చత్వారీ, పంచ, షట్, సప్త, అష్ట, నవ, దశ, ఏకాదశ, ద్వాదశ).

**ఇతః పూర్వం ప్రాణ బుద్ధి దేహ ధర్మ అధికారతః జాగృత్ స్వప్న సుషుప్తి అవస్తాసు, మనసా, వాచా, కర్మణా, హస్తాభ్యాం, పద్భ్యాం, ఉదరేణ, శిశ్నాం, యోన్యాః, యస్మృతం, యదుక్తం, యత్కృతం, తత్సర్వం బ్రహ్మార్పణం భవతు స్వాహా**

అన్న ప్రాయశ్చిత్త మంత్రాన్ని పఠిస్తూ, బ్రహ్మార్పణం భవతు స్వాహా అని పఠిస్తున్నప్పుడు, పూర్ణాహుతి పళ్లెములోని ద్రవ్యములను అగ్నిలోనికి నెమ్మదిగా జారవిడువవలెను.

దత్తాత్రేయ మంత్రము జపిస్తూ కానీ, స్వామి వారి భజనలు పాడుతూ కానీ, హోమగుండము చుట్టూరా ప్రదక్షిణ పూర్వకముగా మూడు ప్రదక్షిణములు చేయవలెను.

తరువాత యథా స్థానములో కూర్చుని, స్రుక్కుతో హోమ భస్మమును అక్కడక్కడ సేకరించాలి. లేదా, దర్భలను హోమాగ్నిలో కాల్చి, నిలువుగా పట్టుకుని, హోమ భస్మమును కూడా తయారు చేసుకోవాలి.

కుడిచేతిలో అక్షతలు తీసుకుని, ఎడమ చేతితో పంచ పాత్రతో నీటిని పట్టుకుని, కుడి చేతిలో పోసుకుంటూ ఆ నీటితోపాటు అక్షతలు ఒక పళ్లెములో జారవిడుస్తూ,

© Srividya Learning Centre | +91 808 825 6632 | srimeru999@gmail.com | www.srimeru.org

మంత్రహీనం, క్రియాహీనం, ద్రవ్య హీనం భక్తి హీనం, శ్రద్ధా హీనం మహేశ్వరా, యత్పూజితం మయా దేవ పరిపూర్ణం తదస్తుతే

అనయా మయాకృత ఏతత్ హోమ సర్వం దత్తాత్రేయ పరమేశ్వరార్పణమస్తు

అని మంత్రం చెప్పాలి.

చివరగా, రెండు అరచేతులను ఊర్ధ్వ ముఖముగా(అనగా అరచేతులు పైకి ఉండేటట్లు) పెట్టుకుని,

హృత్పద్మ కర్ణికా మధ్యే శివేన సహ శంకరీ,

ప్రవిశత్వం మహాదేవి, సర్వ ఆవరణైస్సః,

చిదగ్నిం దేవతాంశ్చ ఆత్మని యథా స్థానం ప్రవేశయామి

అని మంత్రాన్ని పఠిస్తూ, అగ్నిని మనలోనికి పునరావాహన చేసుకోవాలి.

నమస్కార ముద్రతో

ఓం పూర్ణమిదః పూర్ణమిదం పూర్ణాత్ పూర్ణముదచ్యతే

పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవావశిష్యతే

అనే మంత్రమును పఠించాలి.

చివరగా

హరిఃఓం  శ్రీ గురుభ్యోనమః

హరిఃఓం తత్సత్

అని గురుముద్రతో(తెలియకపోతే నమస్కార ముద్రతో) హోమ ప్రక్రియను పూర్ణం చేయవలెను.

చివరగా, ఇంతకు ముందు తీసిన హోమ భస్మమును నుదుటి మీద రక్షగా ధరించి, మిగిలిన వారికి కూడా రక్షగా పెట్టాలి.


ఇతి శివం.

శ్రీవిద్యా సాధనలో ముఖ్య సంపత్తులైన వాక్శుద్ధి, వాక్సిద్ధి కలిగించే దేవత, విశుద్ధి చక్రంలో ఉన్న దత్తాత్రేయుల వారు. అందుచేత, దత్తాత్రేయ ఉపాసన కూడా శ్రీవిద్యలో ఒక ఉపాంగంగా కూడా చెప్పుకోవచ్చును. కావున, శక్తి, సమయము, శ్రద్ధ ఉన్న వారు, పైన వివరించిన విధంగా

© Srividya Learning Centre | +91 808 825 6632 | srimeru999@gmail.com | www.srimeru.org

దత్తాత్రేయ ఉపాసన చేసి, అమ్మవారి యొక్క అనుగ్రహాన్ని దత్తాత్రేయ రూపంలో కూడా పొందవచ్చును.

## **శ్రీ దత్తాత్రేయ యంత్రము**



© Srividya Learning Centre | +91 808 825 6632 | srimeru999@gmail.com | www.srimeru.org